క్లుప్తంగా

రామన్నగూడెంలో గ్రామసభ



రేగొండ: మండలంలోని రామన్నగూడెం గ్రామ పంచాయతీలో ఉపాధిహామీ పనులపై సోమవారం గ్రామసభ నిర్వహించారు. ఏప్రిల్ 2023 నుంచి మార్చి 2024 వరకు గ్రామంలో జరిగిన ఉపాధి పనులపై క్షేత్ర స్థాయిలో కూలీల ఇంటి వద్దకు వెళ్లి వివరాలు సేకరించారు. గ్రామంలోని ప్రధాన రహదారికి ఇరువైపులా నాటిన 110 మొక్కలు చనిపోగా కొత్త మొక్కలను నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆడిట్ డీఆర్‌పీఓ శిరీష, ఎస్‌ఆర్‌పీ కొమురయ్య, ఏసీపీ అంజయ్య, ఏపీఓ జమీర్‌పాషా, టీఏ రమేశ్, పంచాయతీ కార్యదర్శి శంకర్, ఫీల్డ్ అసిస్టెంట్ చందులాల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పరామర్శ



మల్హర్: మండలంలోని అడ్వాలపల్లి గ్రామానికి చెందిన ఇప్ప రాజయ్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని బీఆర్‌ఎస్ నాయకులు సోమవారం పరామర్శించారు. ఆర్థికసాయం అందించి, కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా యువజన నాయకుడు అజ్మీరా బాలాజీ నాయక్, ఇనుగంటి విజయ నాగేశ్వరరావు, బండారు సమ్మయ్య, అజ్మీరా శంకర్ నాయక్, అడ్వాల రాజు, నల్లాల బుచ్చిరెడ్డి, రాజేందర్, రమేశ్, నల్లాల నారాయణ, బండారు రవి తదితరులు పాల్గొన్నారు.

ఒకరికి గాయాలు



రేగొండ: రోడ్డు ప్రమాదంలో ఒకరు గాయపడిన సంఘటన మండల కేంద్రంలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిసిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని తిరుమలగిరి గ్రామానికి చెందిన కొమురయ్య మండల కేంద్రానికి వచ్చిన తిరిగి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఎదురుగా వస్తున్న కారు అదుపు తప్పి అతడిని ఢీ కొట్టింది. దీంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. స్పందించిన హెడ్ కానిస్టేబుల్ లింగమూర్తి సంఘటన స్థలానికి చేరుకుని చికిత్స నిమిత్తం క్షతగాత్రున్ని ఆస్పత్రికి తరలించారు.

గుండెపోటుతో మహిళ మృతి



గంగమ్మ(ఫైల్)

భూపాలపల్లి రూరల్: గుండెపోటుతో మహిళ మృతి చెందిన ఘటన భూపాలపల్లి మండలంలోని నాగారం గ్రామంలో సోమవారం చేసుకుంది. గ్రామస్తులు, మృతురాలు కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కేశబోయిన గంగమ్మ (50) కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తుండేది. కాగా, సోమవారం తెల్లవారుజామున అస్వస్థతకు గురైంది. గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రంలోని 100 పడకల ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందింది. మృతురాలికి భర్త వెంకటయ్య, ఇద్దరు కుమారులు అనిల్, శేఖర్ ఉన్నారు.

వెంకటాపురం(ఎం): పూజలు నిర్వహిస్తున్న బాపూజీ యూత్ సభ్యులు



మంగపేట: వినాయకుడిని నిమజ్జనం చేస్తున్న భక్తులు



ఏటూరునాగారం: రామాలయం గణపతి కమిటీ ఆధ్వర్యంలో..



గంగమ్మ ఒడికి గణపయ్య



వెంకటాపురం(ఎం): వేలం పాటలో లడ్డూను కైవసం చేసుకున్న శ్రీనివాస్ దంపతులు

జిల్లా వ్యాప్తంగా నవరాత్రులు పూజలందుకున్న గణపయ్యను భక్తులు సోమవారం కోలాహలం నడుమ నిమజ్జనం చేశారు. భక్తులు నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా నిమజ్జన కార్యక్రమానికి తీసుకెళ్లి గణేశుడిని గంగమ్మ ఒడికి చేర్చారు. అంతకుముందు స్వామి వారి లడ్డూ వేలం నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్



ములుగు: తోపుకుంట బ్రిడ్జి వద్ద వినాయకుడి నిమజ్జనాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ రవీందర్



ములుగు: వినాయకుడిని నిమజ్జనం చేస్తున్న సిబ్బంది



వాజేడులో..



ఏటూరునాగారం: గోదావరిలో నిమజ్జనం చేస్తున్న భక్తులు



వెంకటాపురం(కె): గణేశుడిని ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు



వెంకటాపురం(ఎం): నిమజ్జనానికి తరలిస్తున్న కమిటీ సభ్యులు



ఎస్‌ఎస్ తాడ్వాయి: జాతర చైర్మన్ లచ్చుపటేల్‌కు లడ్డూ అందజేస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు



ములుగు రూరల్: పూజలు నిర్వహిస్తున్న భక్తులు



గోవిందరావుపేట: గణేషుడిని నిమజ్జనం చేస్తున్న ఎంపీడీఓ జవహర్ రెడ్డి, కార్యదర్శి భారతి



గోవిందరావుపేట: ఊరేగింపులో మహిళలు

50 సంవత్సరాలకే పింఛన్ ఇవ్వాలి

చిట్యాల: దళితులు అన్ని రకాలుగా వెనుకబడి ఉన్నారని వారికి 50 సంవత్సరాలు నిండిన వారికి పింఛన్ ఇవ్వాలని అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర అర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దళితుల కోసం ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలను ప్రకటనలకు మాత్రమే పరిమితం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఇతర కులాలకు 50 సంవత్సరాల వయస్సు ఉన్న వారికి పింఛన్ ఇచ్చిందని దళితులకు కూడా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్, చిట్యాల, టేకుమట్ల మండలాల అధ్యక్షులు సరిగొమ్ముల రాజేందర్, అరకొండ రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పుల్ల మల్లయ్య

ఆర్థిక సాయం అందజేత



ఆర్థిక సాయం అందిస్తున్న క్రీడాకారులు

భూపాలపల్లి రూరల్: తెలంగాణ పారా (దివ్యాంగుల) స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి టేకుమట్ల మండలం అంకుషాపూర్ గ్రామానికి చెందిన సాదా రఘు, పలిమెల మండలంలోని ముకునూరు గ్రామానికి చెందిన మట్టి సాగర్ జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. కాగా, జాతీయస్థాయికి వెళ్లే ఆర్థిక స్తోమత లేకపోవడంతో వారి ప్రయాణ ఖర్చుల నిమిత్తం సింగరేణి భూపాలపల్లి ఏరియా క్రీడాకారులు సోమవారం జిల్లా కేంద్రంలో దివ్యాంగ క్రీడాకారులకు రూ.12 వేల ఆర్థిక సాయం అందించారు. ఎంపికైన ఇద్దరు దివ్యాంగ క్రీడాకారులు రఘు, సాగర్ ఈనెల 21 నుంచి 23 వరకు జార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీలో నిర్వహించే జాతీయస్థాయి పారాత్రో బాల్ పోటీలలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి క్రీడాకారుల సూపర్‌వైజర్ పర్శ శ్రీనివాస్, క్రీడాకారులు రమేష్, తిరుమల, చంద్రశేఖర్, తిరుపతి, ప్రకాష్, రాజమౌళితో పాటు తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

డీఎంహెచ్‌ఓ అల్లెం అప్పయ్య

గోవిందరావుపేట: సీజనల్ వ్యాధులపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్‌ఓ అల్లెం అప్పయ్య అన్నారు. మండల కేంద్రంతో పాటు చల్వాయిలోని బాలికల వసతిగృహాల్లో వైద్య శిబిరాలు సోమవారం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాలకు డీఎంహెచ్‌ఓ హాజరై విద్యార్థినులకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. అనంతరం మలేరియా, చికున్‌గున్యా, డెంగీ, టైఫాయిడ్, దగ్గు వంటి సీజనల్ వ్యాధులు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సునీత, అనూష, పీహెచ్‌ఎస్ లక్ష్మీ, హెల్త్ అసిస్టెంట్లు జంపయ్య, శ్రీనివాస్, కృష్ణయ్య, ఏఎన్ఎంలు కాలిక, రాజక్క, శకుంతల, వార్డెన్లు శ్రీలత, సరిత, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

వెంకటాపురం(కె): పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా ఉంటామని ఎదిర వైద్యాధికారి భవ్యశ్రీ అన్నారు. సోమవారం మండల పరిధిలోని ప్రభుత్వ వసతి గృహాల్లో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వైద్య పరీక్షలను నిర్వహించి మందులను అందజేశారు. అనంతరం విద్యార్థులకు సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు సత్యనారాయణ, సిబ్బంది యాకలక్ష్మి, రామలక్ష్మి, తదితరులు ఉన్నారు.

కన్నాయిగూడెం: ప్రతి ఒక్కరూ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారులు అభినవ్, వరప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని కన్నాయిగూడెం, ముప్పనపల్లి, తుపాకులగూడెం గ్రామల్లోని ప్రభుత్వ వసతి గృహాల్లో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు విద్యార్థులకు పరీక్షలను నిర్వహించి మందులను అందజేశారు. సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రమణ కుమారి, మంజువాణి, కవిత, సబిత లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

వాజేడు: మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్, మినీ గురుగులం, ట్రైబల్ వెల్ఫేర్ బాలికల హాస్టల్, కస్తూరిబా గాంధీ, బాలికల మినీ గురుకులంలో వైద్యులు కొమరం మహేందర్, మధుకర్, గ్యానస సోమవారం విద్యార్థులను పరీక్షించి మందులను అందించారు. వెంకటరమణ, కోటిరెడ్డి, చిన్న వెంకటేశ్వర్లు, లలిత కుమారి, చాయాదేవి, రాజేశ్వరి, ఆశ కార్య ర్తలు, శకుంతల, కుసుమ, ముసేన ఉన్నారు.



కన్నాయిగూడెం: పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది



వెంకటాపురం(కె)లో..



వాజేడులో..

నేటి నుంచి పారిశుద్ధ్య కార్యక్రమాలు

భూపాలపల్లిరూరల్: గాంధీ జయంతి పురస్కరించుకొని నేటి(మంగళవారం) నుంచి అక్టోబర్ 02 వరకు పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి నారాయణరావు సోమవారం ప్రకటనలో ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నేడు అన్ని గ్రామాల్లో ప్రజలు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో వనమహోత్సవం కార్యక్రమం, మరుగుదొడ్ల మంజూరు, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌ల నిర్మాణాల ప్రారంభం చేస్తారని తెలిపారు.

నిమజ్జన ప్రదేశం వద్ద వైద్యశిబిరం

వాజేడు: గణపతి నిమజ్జనం కోసం ఏర్పాటు చేసిన పూసూరు గోదావరి బ్రిడ్జి వద్ద వైద్య సిబ్బంది సోమవారం శిబిరం ఏర్పాటు చేశారు. వాజేడు, వెంకటాపురం(కె), ఏటూరునాగారం మండలాలతో పాటు మరికొన్ని మండలాల నుంచి పూసూరు, ముల్లెకట్ట గోదావరి బ్రిడ్జి వద్ద వినాయక నిమ్మజ్జనం చేస్తున్నారు. ఈ క్రమంలో ఎవరైనా అనారోగ్యానికి గురైనా ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తినా అత్యవసర వైద్యం అందించడానికి ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అదే విధంగా అనారోగ్యానికి గురైన వారికి అత్యసర వైద్యం అవసరమైన క్రమంలో ఏటూరునాగారం, ములుగు తరలించడానికి సిద్ధంగా 108 వాహనాన్ని అందుబాటులో ఉంచారు.



వైద్య శిబిరం వద్ద సిబ్బంది

‘భగీరథ’ నీరు కలుషితం

- చల్వాయిలో ప్రధాన పైపులైన్ లీకేజీ
- విష జ్వరాలతో అల్లాడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు

గోవిందరావుపేట: గ్రామాలకు సరఫరా చేసే మిషన్ భగీరథ నీరు ప్రధాన పైపులైన్ పగిలిపోయి పలుచోట్ల నీరు కలుషితం అవుతోంది. దీంతో కలుషిత నీరు తాగి మండల వ్యాప్తంగా గ్రామాల్లో విష జ్వరాలతో ప్రజలు అల్లాడుతోన్నారు. వైద్య సిబ్బంది క్యాంపులు ఏర్పాటు చేసి సేవలు అందిస్తున్న, విష జ్వరాల నుంచి ప్రజలను పూర్తి స్థాయిలో తప్పించలేక పోతున్నారు. విష జ్వరాలకు, ప్రజల అస్వస్థతకు కలుషితమైన నీరు తాగడమే కారణం అవుతున్నట్లు తెలుస్తుంది. మండల వ్యాప్తంగా పాలంపేట నుంచి మిషన్ భగీరథ నీరు సరఫరా అవుతుంది. ఈ క్రమంలో మండలంలోని చల్వాయి గ్రామంలో జాతీయ రహదారి పైనే మిషన్ భగీరథ ప్రధాన పైపు పగిలిపోయి నీరు కలుషితం అవుతోంది. నెలల తరబడి తాగునీరు కలుషితం అవుతున్న సంబంధిత అధికారులు పట్టించుకున్న పాపన పోలేదు అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో కలుషిత నీటితోనే ప్రజల ఆరోగ్యం దెబ్బ తింటుందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి నీటి లీకేజీని అరికట్టాలని కలుషితం లేకుండా స్వచ్ఛమైన తాగునీరు అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



చల్వాయిలో భగీరథ పైపు లైన్ పగిలిపోయి లీకేజీ అవుతున్న నీరు

స్వచ్ఛమైన నీరు అందించాలి



మా ఇంటి ముందు మిషన్ భగీరథ పైపు లైన్ పగిలి ఇప్పటికి మూడు సంవత్సరాలు అవుతోంది. ఇప్పటి వరకు దానిని బాగు చేయక పోవడంతో అదే నీరు తాగి గ్రామస్తులు విష జ్వరాల బారిన పడుతున్నారు. అంతే కాకుండా 24 గంటల పాటు నీరు వృథాగా పోతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి స్వచ్ఛమైన నీరును అందించాలి.

– కన్నోజు సదానందం, చల్వాయి

కాలుష్య నియంత్రణ సామాజిక బాధ్యత

నర్సంపేట : కాలుష్య నియంత్రణను సామాజిక బాధ్యతగా స్థానిక ఏసీపీ కిరణ్‌కుమార్ అభివర్ణించారు. ప్రపంచ ఓజోన్ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా ఏఎస్‌ఆర్ సేవా సంస్థ నిర్వాహకుడు ఎర్రబోయిన రాజశేఖర్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఏసీపీ కార్యాలయంలో ఏసీపీతో కలిసి సోమవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడారు. సమాజంలోని ప్రతిఒక్కరూ మొక్కలు నాటి కాలుష్యాన్ని నియంత్రించి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఆకాంక్షించారు. తద్వారా ఓజోన్ పొరను రక్షించే దిశగా కృషి చేయాలని కోరారు.



మొక్క నాటుతున్న ఏసీపీ, ఏఎస్‌ఆర్ సంస్థ నిర్వాహకుడు